# ది గర్ల్ ఫ్రం సిఐఎ




మధుబాబు

# ది గర్ల్ ఫ్రం సిఐబి

*(బిందు స్పై థ్రిల్లర్)*

రచన:

మధుబాబు

© Author
© Madhu Baabu
This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

ఆ రోజు హోటల్ 'అశోక్' చాలా రష్ గా వుంది. కస్టమర్స్ అడిగినవి వెంటనే తెచ్చి యివ్వటానికి సర్వర్లు హడావుడిగా అటూ యిటూ పరుగెత్తుతున్నారు. రెస్టారెంటంతా రణగొణ ధ్వనులతో నిండివుంది.

ఒక మూల కూర్చుని సర్వర్ తెచ్చిన కాఫీ సిప్ చేస్తున్నది బిందు. స్ట్రాంగ్ కాఫీ ఆర్డరిస్తే లైట్ కాఫీ తెచ్చాడు సర్వర్. కాఫీ వంక చూడకుండా సిప్ చేసింది. రుచి తెలిసి విసుగ్గా ముఖం పెట్టి సర్వర్ ని పిలిచి డికాక్షన్ తెప్పించుకుందామనే వుద్దేశ్యంతో చెయ్యి ఎత్తింది. అప్పుడే ఖాళీ అయిన ఆమె పక్క టేబిల్ ముందు ముగ్గురు వచ్చి కూర్చున్నారు. టైట్ ఫాంట్స్‌లో చారల చొక్కాలు టక్ చేసి నీట్‌గా వున్నారు. సర్వర్ కేదో ఆర్డరిచ్చి వారి కబుర్లలో వారుండిపోయారు.

సర్వర్ పిలిచి డికాక్షన్ తెప్పించుకునే ఆలోచన మానేసింది బిందు. ఇష్టం లేకపోయినా ఆ కాఫీ ని అలాగే సిప్ చేస్తూ జాగ్రత్తగా వారి మాటలు వినటానికి ప్రయత్నించసాగింది. రహస్యాలు చెప్పుకుంటున్నట్లు చిన్నగా గుసగుసలాడుతున్నారా వ్యక్తులు. అందువల్ల ఏవో కొన్ని తలా, తోకా లేని వాక్యాలు మాత్రమే ఆమె చెవిని చేరగలిగాయి.

"నో...అది...చాలా కష్టం...డేంజరస్ వ్యవహారం సుమా!"

"అయితే ఏం? ఈ పని చెయ్యగలిగిన వాళ్ళం అదీ చేయగలం."

"ఎందుకైనా మంచిది. మొదట ఈ కాగితాలు బాస్ కందచేసి, ఆ యిన్స్పెక్టర్ పని పడదాం."

బిందు అనుమానం నిజమయింది. వారెవరో 'లా ఎబైండింగ్ సిటిజన్స్' కానట్లుంది. తనకు సంబంధించని వ్యవహారమయినా, ఆ విషయమేమిటో పూర్తిగా తెలుసు కోవాలన్న కోరిక ఆమెలో బలీయమైంది.

సర్వర్ బిల్లు చిన్న సాసర్ లో పెట్టి తీసుకువచ్చాడు. హేండ్ బాగ్ లోనుంచి ఐదు రూపాయల కాగితం తీసి సాసర్లో పెట్టింది. ముఖమంతా చిరునవ్వు పులుముకొని కౌంటర్ దగ్గిరికి పోయాడు సర్వర్. అప్పటికి కాఫీలు తాగటం పూర్తి చేశారా వ్యక్తులు. లేచి కౌంటర్ వైపు ఒక వ్యక్తి బిల్లు చెల్లిస్తుండగా మిగిలిన యిద్దరూ బయటికి వెళ్ళిపోయారు. బిందు కూడా తాపీగా లేచి వారిని అనుసరించింది. మూడవ వ్యక్తి కూడా బయటకు పోయాడు. వారిని కనుమరుగు

కానీయకూడదనే వుద్దేశ్యంతో సర్వర్ తెస్తున్న సాసర్‌లో నుంచి మూడు రూపాయల కాగితాలు మాత్రం తీసుకొని, మిగిలిన చిల్లర అతన్నే వుంచుకోమన్నట్లు తల వూపి బయటకు వచ్చింది.

ఆకుపచ్చ అంబాసిడర్‌లో ఎక్కుతున్నారా వ్యక్తులు. అంబాసిడర్ కదలగానే, హోటల్ ఎంట్రన్స్‌కు వంద అడుగుల దూరంలో పార్క్ చేయబడి వున్న జాగ్వార్ స్పోర్ట్స్ కారులో ఎక్కి స్టార్ట్ చేసింది బిందు.

***

ఢిల్లీ నగరం చీకటిలో వింత అందాలు సంతరించుకుంటున్నది. మిలమిలా మెరుస్తున్న నియాన్ లైట్లు ఎడ్వర్‌టైజ్‌మెంట్ కోసం అమర్చిన మెర్క్యూరీ లాంప్స్ వీధుల్ని పట్టపగలుగా మారుస్తున్నాయి.

వందగజాల ముందు పోతున్న అంబాసిడర్ తన దృష్టి పథం నుంచి దాటిపోకుండా జాగ్వార్2లో అనుసరిస్తున్నది బిందు. అప్పటికి వారి వెనకాల పడి మూడు గంటలు కావస్తున్నది. ఢిల్లీ నగరంలో మూడు వంతులు సర్వే చేసి యమునా నదీ తీరానికి పోతున్నారు వాళ్ళు. తన అనుమానమే తప్పవారు ఎటువంటి దుష్కార్యం చేయబోవటం లేదేమో! అన్న సెకండ్ థాట్ మెల్లగా బిందు మెదడులో

ప్రవేశించింది. కాని తను విన్న మాటలు బట్టి వారేవో యిల్లీగల్ పనిమీద పోతున్నట్లే అనిపిస్తున్నది. ఎల్లాగు ఇంతసేపు వారిననుసరించింది. మరో గంట చూసి వెనుతిరగవచ్చని నిర్ణయించుకొని యాక్సిలేటర్ మీద కాలును గట్టిగా తొక్కింది. 'జుమ్' అనే మోతతో ముందుకు దూకింది జాగ్వార్. అంబాసిడర్ వెనుకకు చేరింది.

రెండు వీధులు దాటి హోటల్ 'దిల్ బహార్' ముందు ఆగింది. హోటల్ ప్రక్కనే వున్న సందులో జాగ్వార్ పార్క్ చేసి మెల్లిగా రిసెప్షన్ డస్క్ దగ్గరికి వచ్చింది బిందు. హాలు చివరన వున్న ద్వారంలోనుంచి పైకి పోతున్నారా వ్యక్తులు. నదురూ బెదురూ లేకుండా తను కూడా వారిని అనుసరించింది. హోటల్ దిల్ బహార్ కస్టమర్స్‌కు అన్నీ అందచేయటంలో పేరు మోసింది. ఏది కావాలన్నా అక్కడ దొరుకుతుంది. రాత్రి ఎనిమిది గంటల వేళ ఒక అందమైన యువతి ఒంటరిగా హోటల్లోకి రావటం వారికి నూతన దృశ్యమేమీ కాదు. అలవాటు ప్రకారం చిరునవ్వుతో తల వంచుకున్నాడు రిసెప్షనిస్టు.

ఎదురుపడిన హోటల్ బాయ్స్ తన వైపు చూస్తున్న చూపుల్ని గమనించి తనలో తను నవ్వుకుంటూ ముందుకు సాగింది బిందు. నాలుగో అంతస్థులో ఇరవై రెండో రూములోకి పోయి తలుపులు వేసుకున్నారా వ్యక్తులు. ఇక వారిని వెంటాడే అవకాశాలు లేవు. వారేం చెయ్యబోతున్నదీ తెలుసుకోవటం అసంభవం.

గోడకానుకొని నిలబడి రెండు క్షణాలు యోచించింది. ఇంతలో ఒక రూం సర్వీస్ వెయిటర్ అటువైపు వచ్చాడు. అతన్ని చూడగానే ఆమెకొక యోచన వచ్చి, అతన్ని సైగచేసి పిలిచింది. హేండ్ బాగ్ లోనుంచి మూడు పదిరూపాయల కాగితాలు తీసి అతని చేతిలో కుక్కింది. మాట్లాడకుండా ఇరవై మూడో సెంబర్ రూము వైపు చూపించింది. అర్థమైనట్లు తలవూపి గబగబా కిందికి వెళ్ళిపోయాడతను. ఐదు నిముషాలలో ఒక తాళం చెవిని తీసుకువచ్చాడు. ఇరవై మూడు ఖాళీగా లేదు. ఇరవై నాలుగో గది బిందు పేరిట బుక్ చేసి వచ్చాడు. రూం రెంట్ కట్టగా మిగిలిన డబ్బు అతన్నే వుంచుకోమని చెప్పి తలుపు తెరిచి లోపల ప్రవేశించింది.

విశాలంగా వున్నదా గది. ఒక చివర ఫోమ్ బెడ్, దానినానుకొని టీపాయ్, చిన్న బాల్కనీ, ఎటాచ్డ్ బాత్ రూం, ఇరవై ఎనిమిది రూపాయలకు తగినట్లే వుంది. అయినా గది అందం చూసే పరిస్థితిలో లేదామె. తలుపు బోల్టు వేసి బాత్‌రూమ్‌లోకి పోయింది. ఇరవై రెండో గది గోడకు ఆనుకుని వుంది బాత్ రూం. రెండు గదుల మధ్యగా కట్టిన గోడ సన్నగానే వున్నా అవతలి గదిలో నుంచి మాటలేం వినిపించటంలేదు.

తలుపు దగ్గరిగా లాగి, బయటికి వచ్చింది. బెడ్ మీద పడవేసిన హేండ్ బాగ్ లోంచి చిన్న రేకు పెట్టెను బయటికి తీసింది. అందులో రకరకాల సామాన్లున్నాయి. సన్నపాటి వైర్లు, వెంట్రుక కన్నా సన్నంగా వున్న నైలాన్ వైరు వుండ, బటన్స్ లాంటి చిన్న మెటల్స్ గోలీలు, చిన్న పిల్లలు దాచుకునే ఆటవస్తువుల డబ్బాలాగా వున్నదా పెట్టె. ఒక బటన్ తీసి దానికున్న మినీసైజు కొక్కేనికి నైలాన్ వైరును ముడివేసి, దారాన్ని వూడతీసి జారవిడుస్తూ బాల్కానీలోకి వచ్చింది. నాలుగడుగుల దూరంలోనే వున్నది ఇరవైరెండోగది బాల్కనీ. మెటల్ బటన్ ని రెండుసార్లు గాలిలో తిప్పి ఆబాల్కనీలోకి విసిరింది. ఒక ఫ్లవర్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=291**